

గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 ఫిబ్రవరి 2026

## వీధులలో చెత్త పడేస్తే జరిమానా

ముద్దనూరు, ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:



పట్టణంలో చెత్త ఆపరిశుభ్రంగా పడేస్తే పంచాయతీ సిబ్బంది జరిమానా విధిస్తారని జెడ్పి సీఈవో ఓబులమ్మ అన్నారు. సోమవారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జడ్పీసీఈవో, డిఎల్‌డిఓ రామాంజనేయులురెడ్డి పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించి కార్మికులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కలిగి ఉండే వారి ఇంటి ఆవరణ లోనే చెత్తబుట్టలో చెత్తను వేయాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా డిఎన్ పల్లె గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాధాకృష్ణ వేణి డిప్యూటీ ఎండిఓ వీరభద్రుడు పంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సంబరాల రాంబాబు నోరు అదుపులో పెట్టుకో : మంత్రి మండిపల్లి

రాయచోటి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సంబరాల రాంబాబు నోరు పదవులు పెట్టుకోకపోతే ఇక మేము ఉపేక్షించమని, వైసిపి నాయకులను, వైసిపి కార్యకర్తలను, వైసిపి సానుభూతిపరులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మీడియా సమావేశంలో హెచ్చరించారు. ఈరోజు ఉదయం రాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి అర్హత బుడబుడకల రాంబాబుకు లేవని ఆయన అతనిని ఎద్దేవా చేశారు. సంబరాల రాంబాబు అయిన అంబంటి రాంబాబు ఎప్పుడో 1985లో ఒక్కసారి ఎమ్మెల్యేగాను, గత వైసిపి పార్టీలోఒక సారి ఎమ్మెల్యేగా గెలిచి, వైసిపి పార్టీలు ఇతనికి ఏ స్థానమో ఏంటో తెలీదు, కేవలం జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం బుడబుడకల రాంబాబుకు కండకావరం ఎక్కి, నాలుగు పర్యాయములు ముఖ్యమంత్రిగా సక్రమమైన పరిపాలన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నోటికొచ్చినట్లు మాట్లాడటం సమంజసమా అని మీడియా ముఖంగా వారిని గర్జించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత వైయస్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దోచుకోవడమే పరమావధిగా పెట్టుకున్న మీరు పేద రైతులను బెదిరించి వారి భూములను లాక్కోలేదా, కాంటాక్ట్ పనులు చేసిన కాంట్రాక్టర్లు కూడా బిల్లులు సక్రమంగా ఇవ్వకుండా, కాంట్రాక్టర్లు అప్పుల పాలై ఇతర రాష్ట్రాలకు పారిపోలేదా అని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి వారిని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో పెట్టుబడిదారులే కరువయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రకాశం జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఊచపోతా కూసిన ఘనత వారికె దక్కుతుందన్నారు. అలాంటి నీచ సంస్కృతి వైసిపి కాంగ్రెస్ పార్టీదని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆయన తోపాటు కార్యకర్తలు కూడా క్రమశిక్షణతో ఎంతో సహనం ఓర్పుతో ఉండబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని తెలుగుదేశం కార్యకర్తలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయకుండా అక్రమంగా నిర్బంధించి ఆయనను 54 రోజులు జైల్లో పెట్టిన కూడా ఆయన మచ్చలేని నాయకుడిగా తెల్ల పేపర్ లాగానే బయటకు వచ్చారని ఆయన అన్నారు. అలాంటి పెద్దమనిషి పై వైసిపి వారు విమర్శిస్తే మా స్పందన ఎలా ఉంటుందో వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేస్తామని ఆయన హెచ్చరించారు. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను చూడలేక రాబోయే ఎన్నికలలో ఓటమి చెవి చూడక తప్పదని వారు భయపడి ఇలాంటి చేతగాని విమర్శలకు దిగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వైసీపీకి 11 సీట్లు కూడా రావని, ఏప్రిల్ మేలో జరగబోయే స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మొదలవు ఎన్నికల్లో గెలవలేమనే సాకుతో ఇలాంటి నీచమైన సంస్కృతికి ఒడిగట్టుతున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావతమైతే తగిన రీతిలో బుద్ధి చెప్తామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో భారులు తీరిన ప్రజాసమస్యలు

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



కలెక్టరేట్‌లో భారులు తీరిన అర్జీదారులు

కలెక్టరేట్‌లో ప్రజాసమస్యలపై విన్నవించుకునేందుకు ప్రజలు భారీగా బారులు తీరి నిలబడ్డారు. ఎన్నికల పోలింగ్‌ను తలపించేలా ఉదయం 10గంటలకే కలెక్టరేట్‌లో క్యూలైన్లో పెద్ద ఎత్తున ప్రజలు ఫిర్యాదుల ధరఖాస్తులను చేత పట్టుకొని నిలబడడం జరిగింది. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ ఎస్‌లో భూ సమస్యలపైనే ఎక్కువగా ప్రజలు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు విన్నవించుకోవడం జరిగింది. జిల్లాలోని మదనపల్లెతో పాటు తంబళ్ళపల్లె, రాయచోటి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున ప్రజాసమస్యలపై ప్రజలు కలెక్టరేట్‌కు తరలి రావడం జరిగింది. వితంతువులు, వికలాంగులు, వృద్ధులు కూడా సంక్షేమ పథకాల కోసం తరలి వచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. భూ రీసర్వేలో జరిగిన తప్పుల తడకపై కూడా అధికంగా ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. ప్రధానంగా హౌసింగ్, పెన్షన్లు, రోడ్లు, నీటిసమస్య, భూకబ్జాలపై న్యాయం చేయాలంటూ ప్రజలు కలెక్టరేట్‌లో విన్నవించారు. ఇక ప్రజాసంఘాల నాయకులు పలు సమస్యలను విన్నవించారు. పీలేరులో పోలీస్ సబ్‌డివిజన్ ఏర్పాటు చేయాలని కూడా విన్నవించడం జరిగింది. జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ప్రధానంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యను కూడా తీర్చాలంటూ కాలనీల అసోసియేషన్ సభ్యులు విన్నవించడం జరిగింది. కొద్దిసేపు కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ సమస్య నెలకొనడంతో అర్జీదారులు పడిగాపులు కాసారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశాలిచ్చారు. ప్రజాసమస్యలు అర్జీదారులు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలని జిల్లా అధికారులు అర్జీదారులకు తెలియజేసినట్లు అర్జీదారులు తెలిపారు.

### వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై

## ప్రజలలో అవగాహన పెంచాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లి ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజలను అవగాహన పెంచాలని, ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి పీలేరు ఆర్డీఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రజల నుండి వివిధ రకాల సేవలపై తీసుకున్న అభిప్రాయాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, స్వామిత్వ, రీ సర్వే స్వర్ణాంధ్ర కేపిఐలు తదితరు అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో అమలు చేస్తున్న ఎం ఎస్ ఎం ఈ పార్కులు, పర్యాటక సంబంధిత ప్రధాన ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు చేపట్టి నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖపై సమీక్షి స్తూ ఎన్టీఆర్ హౌసింగ్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. ప్రజల నుంచి వివిధ అంశాలపై తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. రీ సర్వే ఫేస్ 2, ఫేస్ 3 పనులలో జాయింట్ ఎల్ పి ఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యపరిష్కారానికి సబ్ కలెక్టర్ ఆదేశం

రాజంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



రాజంపేట క్రీడా మైదానంలో సమస్యలు పరిష్కరించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ క్రీడామైదానాన్ని పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం చాలా చోట్ల గుంతలు, రాళ్లు ఉండటం గమనించారు. ఈ విషయమై డిఎస్డివో గౌస్ తో మాట్లాడారు. అనంతరం సమస్యలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ఆదేశాలతో క్రీడా మైదానంలో సమస్యలు పరిష్కరించేందుకు, అభివృద్ధి చేసేందుకు నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని డి.ఎస్.డి.ఓ ను ఆదేశించారు. క్రీడామైదానం లో ఉన్న సమస్యలను, వివిధ క్రీడలకు సంబంధించి విశ్రాంత పిఇటి షామీర్ భాషా సబ్ కలెక్టర్కు వివరించారు.

## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. సోమవారం పార్టీ అర్బన్ కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఉండాలన్నారు. సూపర్ సిక్స్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని,పట్టణ స్థాయి లో ప్రతి కార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు. ఏ స్థాయిలో ఉన్న నాయకులైనా స్థానికంగా ఉన్న పట్టణ కమిటీలతో కలసి పని చేయాలని అన్నారు. పట్టణ నాయకులు మిగతా వారితో కూడా వారితో చర్చించి వారిని కలిపేటటువంటి బాధ్యత తీసుకోవాలన్నారుఅనంతరం పట్టణ స్థాయిలో పార్టీ బలోపేతానికి చర్చించి నాయకులకు,కార్యకర్తలకు చమర్తి జగన్ మోహన్ రాజ పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇడిమడకలకుమార్, టి లక్ష్మీనారాయణ, అడపాల శ్రీనివాసులు, గుగ్గిళ్ళ చంద్రమోళి, కరీం, రామనగర్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో ప్రజలకు తీవ్ర నిరాశ

కూటమి అరాచకాలపై ఎంపీ అవినాశ్ రెడ్డి ఫైర్

పులివెందుల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలను పూర్తిగా నీరుగార్చిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వైఎస్సార్సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో కీలక సంక్షేమ, అభివృద్ధి పథకాల కేటాయింపులు భారీగా తగ్గించడం దారుణమని ఆయన విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి అత్యంత కీలక పథకాల నిధుల్లో కోత విధించడం వల్ల రాష్ట్ర అభివృద్ధి తీవ్రంగా దెబ్బ తింటుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకానికి గతేడాది రూ.88 వేల కోట్లు కేటాయిస్తే, ఈసారి కేవలం రూ.30 వేల కోట్లకే పరిమితం చేయడం పేదలపై కేంద్రం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార దర్పంతో వ్యవహరిస్తోందని ఎంపీ అవినాశ్ రెడ్డి మండిపడ్డారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇండ్లపై కూటమి నాయకులు రౌడీల్లాగా దాడులు చేసి, కట్టెలు, రాడ్లతో ఇళ్లను పగలగొట్టడం, నిప్పు పెట్టడం అత్యంత దారుణమని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

## సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రంగడు

పులివెందుల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయినా సోమవారం నాడు సింహ వాహనంపై భక్తులకు శ్రీదేవి, భూదేవి సమేతులైన శ్రీ రంగనాథ స్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు స్వామివారికి ప్రసాద పంపిణీ కార్యక్రమానికి తుపాకుల ప్రసాద్, సోమవారం ప్రసాద పంపిణీకి శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు కుటుంబ సభ్యులు సహకరించారు అని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో కె.వి.రమణ ఉబయదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి లక్ష్యంతో

## ఉన్నత చదువులను కొనసాగించాలి

వేంపల్లి నారాయణ పాఠశాల యజమాన్యానికి హ్యాట్సాఫ్

రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్రెడ్డి

వేంపల్లె: ఫిబ్రవరి 02 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థిలోను లక్ష్యంతో ఉన్నత చదువులను కొనసాగించాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికోరారు. సోమవారం వేంపల్లి పట్టణంలోని గండి రోడ్డు నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్కూల్ డే మరియు ఫేర్ వెల్ డే కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆ పాఠశాల, కళాశాల విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణరెడ్డి అధ్యారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండల బుద్ధప్రసాద్, పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి తులసి రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మాజి ఫైనాన్స్ డైరెక్టర్ షబ్బీర్,పులివెందుల జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ తదితర నాయకులు హాజరై వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు అతిథులకు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. యాంకర్ అమూల్య రెడ్డి, సినీ యాక్టర్ వెంకి టీంల ఆధ్వర్యంలో జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, హాస్య నాటికలు విద్యార్థులను మంత్ర ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన భావోద్వేగ ఫేర్ వెల్ కార్యక్రమం హాజరైన వారిని ఆలోచింపజేసింది. తమ పాఠశాల జీవితం, గురువుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు వ్యక్తం చేసిన మాటలు అందరినీ కదిలించాయి. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షలను ఎలాంటి భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. కష్టపడి చదివితే విజయమే తప్పక వస్తుందని, గురువుల మార్గదర్శనం జీవితాంతం తోడుగా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఇతర అతిథులు కూడా మాట్లాడుతూ వేంపల్లి నారాయణ విద్యాసంస్థలు విద్యారంగంలో అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఫేర్ వెల్ పొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తెలంగాణ వల్లీ, వేమకుమార్, భద్ర, యాసీన్, తో పాటు భారీ సంఖ్య లో విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## విద్యాంజలిలో ప్రతి పాఠశాల నమోదు తప్పనిసరి

ఏపీసీ డాక్టర్ నున్నే అనురాధ

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ( ఏపీసి ) డాక్టర్ నున్నే అనురాధ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యాంజలి కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా నమోదు కావాలని ఆమె ఆదేశించారు. సోమవారం మదనపల్లెలోని శ్రీ వేద పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని 30 మండలాల విద్యాశాఖాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్లు, రిసోర్స్ పర్సన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత సేవలు కలిపి దాదాపు 100కు పైగా అంశాలను విద్యాంజలి పోర్టల్‌లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయవచ్చు అన్నారు. పోర్టల్‌లో అవసరాలను నమోదు చేయడం ద్వారా దేశంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులైన వ్యక్తులు నేరుగా పాఠశాలలకు సహాయం అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి పాఠశాల తమ అవసరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల వనరుల కొరత తీరుతుందన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములయ్యే సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుండి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యాంజలి అనేది పూర్తిగా స్వచ్ఛంద సేవతో కూడిన కార్యక్రమమని, దీని ద్వారా ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించబడవని స్పష్టం చేశారు. కొంతమంది కేటుగాళ్లు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారి పట్ల నిరుద్యోగులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో మదనపల్లె ఉప విద్యాశాఖాధికారి లోకేశ్వర రెడ్డి, విద్యాంజలి జిల్లా నోడల్ ఆఫీసర్ జి. కరుణాకర్, శ్రీ వేద పాఠశాల చైర్మన్ లక్ష్మీ నారాయణ రెడ్డి, పోర్డు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి లలితమ్మ, ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, రిసోర్స్ పర్సన్లు గోస్పీర్, రెడ్డమ్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## అక్కడ ఆదమరిస్తే ఇక అంతే

- హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యం - నిత్యం ప్రమాదాలు

కలికిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

కలికిరి–ముర్రేవాండ్లపల్లి రోడ్డు మార్గంలో హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కలికిరి–తిరుపతి హైవే రోడ్డు మార్గం నుంచి ముర్రేవాండ్లపల్లె గ్రామానికి వెళ్లేందుకు హైవే నుంచి అండర్ గ్రౌండ్ రహదారిని హైవే అథారిటీ అధికారులు ఏర్పాటు చేశారు. హైవే అండర్ గ్రౌండ్ కింద వర్షపు నీరు పోకుండా సిమెంటుతో అతి ఎత్తుగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. అక్కడ ఎలాంటి ప్రమాద సూచికలు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో నిత్యం స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లు తెలియక ద్విచక్రవాహనదారులు పలువురు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ విషయం హైవే అథారిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు మార్గం నుంచి కలికిరికి అధిక సంఖ్యలో రైతులు, ప్రజలు, విద్యార్థులు తమ సొంత పనుల నిమిత్తం వస్తుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి అండర్‌గ్రౌండ్ వద్ద సూచిక బోర్డులు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## వేడుకగా సిటిఎం శ్రీ నలవీర గంగాభవాని సిద్దుల భుక్తి

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం సిటిఎం శ్రీ నలవీర గంగాభవాని అమ్మవారి గంగజాతరలో భాగంగా సోమవారం ఎంత వైభవంగా సిద్దుల భుక్తి అమ్మవారి ఊరేగింపు, పల్లె బాణాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి తిరుణాల, బుధవారం జరిగే తిరునాళ్ళకు అంతా సిద్ధం చేశారు. సర్పంచ్‌లు అనంద పార్థసారధి, పి.మహేష్‌బాబు, ఎంపిపి రెడ్డమ్మ వెలుగు చంద్ర, జాతర నిర్వాహకులు సురేంద్రరెడ్డి, రెడ్డిస్వామి, పోగాకు వీర ప్రతాప్, ఓసూరి కిరణ్‌కుమార్ ఈ జాతరను ఘనంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నారు. మంగళవారం, బుధవారం జరిగే జాతరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు కర్నాటక, తమిళనాడు రాష్టాటల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరు కానున్నారు. జిల్లా ఎస్‌పి దీరజ్‌కునుబిల్లి ఆదేశాల ప్రకారం డిఎస్‌పి మహేంద్ర, సిఐ కళావెంకటరమణ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించనున్నారు.

## పొలతల క్షేత్రానికి లైట్‌ఫోల్

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని పొలతల మల్లేశ్వర దేవస్థానానికి 42 అడుగుల నూతన ఐమాస్ లైట్‌పోల్‌ను చెన్నంరాజుపల్లి వైసీపీ ఈస్ట్‌జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రఘునాథ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండల ఎంపీపీ మాచునూరు వరలక్ష్మి, మాచునూరు వీరారెడ్డిలు సోమవారం లైట్‌పోల్‌ను ప్రారంభించడం జరిగింది. భక్తులు పొలతల క్షేత్రంలో ఈ లైటు ఏర్పాటుతో చాలా ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కారం చూపాలి





**మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి జిల్లా కలెకటర్ నిశాంత్‌కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా సంయక్త కలెక్టర్ శివనారాయణశర్మ, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి మదుసూదన్‌రావు.జిఎస్‌డబ్ల్యుఎస్ లక్ష్మీపతి ఆయాశాఖల జిల్లాస్థాయి అధికారులు పాలొగన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను గ్రామాలను పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని మదనపల్లెతో పాటు తంబళ్ళపల్లె, రాయచోటి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున ప్రజాసమస్యలపై ప్రజలు కలెక్టరేట్‌కు తరలి రావడం జరిగింది. వితంతవులు, వికలాంగులు, వృద్దులు కూడా సంక్షేమ పథకాల కోసం తరలివచ్చి సమస్యలపై విన్నవించారు. భూ రీసర్వేలో జరిగిన తప్పుల తడకపై కూడా అధికంగా ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. ప్రధానంగా హౌసింగ్, పెన్షన్లు, రోడ్లు, నీటిసమస్య, భూకబ్జాలపై న్యాయం చేయాలంటూ ప్రజలు కలెక్టరేట్‌లో విన్నవించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ అదేశ్యాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా, మండలస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ నుండి ప్రాణహాని ఉంది

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరులో ఒక కౌన్సిలర్ నుండి తనకు ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాల్సిందిగా జిల్లా ఎస్పీని కోరతానని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుదాకర్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని తన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి వాటిని అరికట్టాల్సి న అవసరం వుందని స్పష్టం చేశారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో స్వామినాథ్ అనే వ్యక్తి ని దారుణంగా హింసించడం, పత్తికొండ లో రమేష్ అనే దళితునిపై దాడి చేయడం దారుణమైన సంఘటనలని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రొద్దుటూరు లో తనపై కూడా ఓ కౌన్సిలర్ తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, మరో వైపు ఇంకో దళిత నాయకుడిని తనను విమర్శించేలా ఉసిగొలుపుతున్నారని వివరించారు. తనకు ఆ కౌన్సిలర్ నుండి ప్రాణహాని వుం దని, త్వరలోనే ఈ విషయమై ఎస్పీ ని కలిసి రక్షణ కోరాతనని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొండయ్య మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. గతంలో కేవలం తాను పిలిస్తేనే సుధాకర్ మాదిగ పోలీస్ స్టేషన్ కి వచ్చారని ఆ కేసులో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. కానీ కొందరు పదిగట్టుకుని సుధాకర్ మాదిగ పై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులుగా సుబ్బరాయుడు, కొండయ్య, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం

**ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 2 ప్రభాత వార్త :,**



విద్యార్థులలో దేశభక్తి, జాతీయ సమైక్యత, ఆత్మ విశ్వాసం పెంపొందింప చేస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం 1982 ఫిబ్రవరి రెండవ తేదీన ఆవిర్భవించిందని ఆపస్ రాష్ట్ర కార్యదర్శులు వెంకట్రామి రెడ్డి, సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం 45వ ఆవిర్భావ దినోత్సవం కడప లోని కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1984లో రిజిస్టర్ కాబడి 2004వ సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (తిశిగిలీ) ఉపాధ్యాయ సంక్షేమం కోసం చేసిన అనేక పోరాటాల ఫలితంగా 2022లో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నందు శాశ్వత సభ్యత్వం, నిబీళీ స్టీరింగ్ కమిటీ మరియు మేనేజ్మెంట్ కమిటీ సభ్యత్వం పొంది మరింత బాధ్యతాయుతంగా నూతన ఉత్సాహంతో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నదని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆపస్ జెండాను ఎగరవేసి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం విద్యార్థుల ప్రగతి కోసం కట్టుబడి ఉంటామని సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, నాగరాజు, చంద్ర మోహన్, రామ్మోహన్ రెడ్డి, జిల్లా మీడియా ఇంచార్జ్ బాలకృష్ణుడు, పెండ్లి మర్రి, కడప, వల్లూరు, కమలాపురం మండల బాధ్యులు రెడ్డయ్య రెడ్డి, కె.పి. గంగన్న, రెడ్డయ్య, పీర్ల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పాలకుంట శ్రీనివాసులుకు ఘన సన్మానం

**పీలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గా నియామకమైన పాలకుంట శ్రీనివాసులు కు పీలేరు చెందిన మీడియా మిత్రులు ఘన సన్మానం చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని వార్త పత్రిక పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నాగరాజ వార్త ప్రాంతీయ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో మీడియా మిత్రులు అందరూ కలిసి ఆయనను శాలువాలు, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ నన్ను నమ్ముకున్న వారిని నా వంతు సహాయ సహకారాలు అందించి అందరికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కార మార్గం చూపించి నా వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, ఏబీఎన్ రాజు, టీవీ 5 మస్తాన్, బిగ్ టివి రవి కిషోర్, సాక్షి రామానుజులు, ఈనాడు సురేంద్ర, టెన్ టీవీ తులసి, సాక్షి ఎడివిటీ ప్రభాకర పాల్గొన్నారు.

## పుంగనూరుకు హంద్రీనీవా జలాలు

**పుంగనూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



పట్టణంలోని పుంగమ్మ చెరువుకు హంద్రీనీవా జలాలు పూర్తిస్థాయిలో చేరుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం చెరువులోని మరవ పోయే ప్రాంతాన్ని బండలతో నిలబెట్టారు అనంతరం మరవ ద్వారా జలాలను విడుదల చేయనున్నట్లు రైతులు తెలిపారు. జలాల విడుదలకు ముందు చెరువు వద్ద మరవకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పుంగమ్మ చెరువుకు హంద్రీనీవా జలాలు విడుదల కావడం ఎంతో హర్షణీయమని రైతులు పేర్కొన్నారు. ఈ జలాల ద్వారా పుంగనూరు ప్రాంతంలో వ్యవసాయానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. పుంగనూరు రైతులు తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చెరువు కమిటీ చైర్మన్ మొగిలి యార్ రెడ్డి, సందీప్ రెడ్డి పృథ్విధర్ రెడ్డి, వెంకి, మహేంద్ర రాజు, సుప్రీ, రెడ్డప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**పుంగనూరు రూరల్,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జానవాణి కార్యక్రమంలో ముఖ్యంగా రెండు సమస్యలు పార్టీ దృష్టికి వచ్చాయి, పుంగనూరు నుండి రామసముద్రం రోడ్డు, పుంగనూరు నుండి ముల్ బాగల్ రోడ్డు సౌకర్యం చెయ్యాలని, గవర్నమెంట్ ఆస్పత్రిలో ప్రభుత్వం తరపున బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు వినతలు వచ్చాయి.ఇంచార్జి సిరివేలు గంగాధర్ మాట్లాడుతూ కూటమిలో బాగంగా జనసేన పార్టీ ఏర్పాటు చేసిన జనవాణీ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి కేసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించే విధంగా పార్టీ కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నాయకులు రామాంజనేయులు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణికంత, లీగల్ సెల్ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు గాజుల నరేష్, సోమల మండల అధ్యక్షులు నాగభూషణ్, చౌడేపల్లి నాయకులు హేమవంత, పట్టణ నాయకులు భార్గవ్, అనిల్, వినోద్ రూరల్ నాయకులు రెడ్డి, గణ, డైరెక్టర్ మురళి, కోలా రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## ఎనర్జీ అసిస్టెంట్ల సమస్య పరిష్కారానికి యాజమాన్యం స్పందించాలి

**రాజంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ఎనర్జీ అసిస్టెంట్లు 5 సంవత్సరాలకు పైగా నిరంతరంగా విద్యుత్ శాఖలో గ్రేట్ టు జేఎల్ఎంలు గా పని చేసి జే ఎల్ ఎంలుగా కన్వర్షన్ పొందిన అనంతరము హై కోర్టు తీర్పు ద్వారా రివర్షన్ ఇవ్వడము జరిగిందని, ఈ సమస్య యొక్క తీవ్రతను గమనించి యాజమాన్యమే హైకోర్టుకు వెళ్లి పరిష్కరించాలని యూఈఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే కిరణ్ కుమార్ కోరారు. సోమవారం విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ముందు ఎనర్జీ అసిస్టెంట్లు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ. శ్రీహరి మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఖాళీగా వున్న పోస్టులు కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ సిబ్బందితో భర్తీ చేయాలని, రిటైర్ అయిన ఈపీఫ్ పెన్షన్ పొందే ఉద్యోగులకు కూడా మెడికల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎనర్జీ అసిస్టెంట్ లకు కోర్టు తీర్పును పరిశీలించి, వారు జూనియర్ లైన్ మెన్ గా కొనసాగెందుకు చర్యలు తీసుకొనేంతవరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు.అలాగే కాంట్రాక్ట్ కార్మికులను తెలంగాణ తరహాలో మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కానీ పక్షంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్ మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినటువంటి ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పైన యాజమాన్యమే హైకోర్టులో ఇంప్లీడ్ అయ్యి కేసు పరిష్కారం చేయాలన ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో వున్న కరువు బత్యం విడుదల చేయాలనీ, నూతన వేతన సవరణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వి సుబ్రహ్మణ్యం, రాజా, ఎం నాగ బాలాజీ రావు, రమేష్, వెంకటరమణ, షరీఫ్, చైతన్య, చిన్నయ్య, అశోక్, జేఎల్ఎంలు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమం

**పీలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి తిమ్మారెడ్డి

కార్యకర్తలు లేని పార్టీ మనుగడ అసాధ్యమని,ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఉమ్మడి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. పత్తేగడ గ్రామ పంచాయితీ లోగల శ్రీ అంకాలమ్మ దేవాలయం పాదాల వద్ద జరిగిన సమస్థగత ఎన్నికల నేపథ్యంలో జరిగిన " రచ్చబండ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అందరి సమక్షంలో అందరి ఆమోదం, ఏకాభిప్రాయం మేరకు గ్రామ కమిటీ అధ్యక్షునితోపాటు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులను, జనరల్ సెక్రటరీలను, సెక్రటరీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని భరోసా కల్పించారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి అన్యాయ, అక్రమాలకు తావు లేకుండా నీతి,నిజాయితీ, నిబద్ధత కూడిన పనులు మాత్రమే జరిగాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పడినప్పటి నుండి అక్రమార్జనకు తలుపులు బార్లు తెరచి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన, జరుగుతున్న పనులలో అవినీతి, అక్రమాలు కోకొల్లలు అన్నారు. జరగబోవు స్థానిక సంస్థల, సాధారణ ఎన్నికలలో కార్యకర్తలు తమ సత్తాను ఓటు రూపంలో తెలియచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు నల్లారి శ్రీకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చింతల రమేష్ కుమార్ రెడ్డి, పీలేరు నియోజకవర్గం హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున, మండల ఉపాధ్యక్షులు వేంపల్లి బావాజీ మరియు వాసు నూరి వెంకటపతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వేంపల్లి ఖాదర్ భాష, మండల వాణిజ్య విభాగమ అధ్యక్షులు గుండ్లూరు రాజగోపాల్, గుట్టపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి, వాసునూరి విజయ్ కుమార్, అక్కులప్ప, రెడ్డప్ప, ప్రతాప్, రఘు, వాసునూరి మునెయ్య, బొజ్జ సిద్దయ్య, మదన, గోపెమ్మ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కనుబిల్లి ధీరజ్ కు వినతి

**పీలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లి కేంద్రంగా జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ కనుబిల్లి ధీరజ్, అదేవిధంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,లకు పీలేరు నందు డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ పీలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడి నెల పూర్తి కావస్తున్న ఆర్డి.ఓ. కార్యాలయం ఏర్పాటు తప్ప ఇంతవరకు డిఎస్పి కార్యాలయం ఏర్పాటు కాలేదని అదేవిధంగా డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయవలసిన పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాల కూడా ఏర్పాటుకు నోచుకోలేదని పీలేరు మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పలు సమస్యలపై అధికారులను కలవాలంటే పీలేరు నుండి రాయచోటి దాదాపు 60 కిలోమీటర్ల ప్రయాణం చేయాలి ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలో పలు ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు వ్యప్రయాసలకు గురై కార్యాలయాలకు వెళ్ళవలసిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి కావున ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి పీలేరులో డిఎస్పి కార్యాలయం అదేవిధంగా డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయవలసిన పలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు పై తక్షణమే స్పందించాలని వీరు కోరారు.వినతి పత్రం సమర్పించిన వారు పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు నడిమి కంద్రిక సుధాకర్ బాబు, పాలకుంట శ్రీనివాసులు, తుమ్మల ధరణి కుమార్, ముల్లంగి చంద్రయ్య, జెట్టి మల్లికార్జున దుబ్బా శ్రీకాంత్, బద్దె భాను ప్రకాష్, తిమ్మయ్య పాల్గొన్నారు.

## వినూత్న పరిశోధనలతో పరిష్కారం చూపాలి

**కురబలకోట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు సోమవారం ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి), న్యూఢిల్లీ వారి సహకారంతో కృత్రిమ మేధస్సు, సిలికాన్ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్ !! రీసెర్చ్ అవకాశాలు అనే అంశంపై మూడు రోజుల జాతీయ స్థాయి వర్కుషాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐఐటీ మద్రాస్ ఆర్!!డి అడ్వైజర్ ప్రొఫెసర్ దండు రాధా ప్రసాదరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలు కేవలం బోధనకే పరిమితం కాకుండా, వినూత్న పరిశోధనల ద్వారా సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికతల్లో నైపుణ్యం సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్ కుసుమ, కోఆర్డినేటర్ డాక్టర్ కే.నిర్మల దేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాపునేత అంటే అంబటి ఒక్కరే కాదు

**వేంపల్లె:ఫిబ్రవరి 02(ప్రభాత వార్త)**



రాష్ట్రంలో కాపు నేత అంటే అంబటి రాంబాబు ఒక్కరే కాదని.. ఈ విషయాన్ని వైసిపిలో ఉంటూ తాము కాపు నేతలంటూ చెప్పుకునే వాళ్లు గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. సోమవారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి కి చెందిన అంబటి రాంబాబు గురించి వేంపల్లెకు చెందిన కొందరు కాపునేతలు మాట్లాడడం శోచనీయమన్నారు. కాపు నేతలకు కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరుగుతుందని, కాపుల ఎదుగుదలకు జీర్ణించుకో లేక పోతుందని చెప్పడం అవాస్తవం అన్నారు. గత 40 ఏళ్ల పైబడి సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి, నిత్యం రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏపి సిఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ కాపునేతలు ఎలా సమర్థిస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు ఎడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, కాపునేతలు గాలిహరిప్రసాద్, నామా వేమకుమార్, పిపి చెంద్రాయుడు, కంతూరి వెంకటేష్, మల్లికార్జున,

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక

**కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వద్ద ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 161 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తేవచ్చన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకుంటున్నారు. వాటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ప్రకాష్‌బాబు, మహిళా డీఎస్పీ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగం పరిశీలన

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొత్తగంగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన పంటకోత ప్రయోగాలను మండల వ్యవసాయాధికారి బి.అరవింద నాయక్ తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో గ్రామంలో సాగు చేసిన శనగ పంటలో ప్రభుత్వం కేటాయించిన సర్వే నెంబర్లలో పంట కోత ప్రయోగం ఎంపిక, వాటి యొక్క దిగుబడి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతేకాక గ్రామంలోని సాగు చేసిన పంటలన్నింటినీ డిజిటల్ క్రాప్ బుకింగ్‌లోకి తీసుకురావాలని తెలిపారు. తదుపరి రైతులతో మాట్లాడుతూ ఇప్పుడు తమ సొంతంగా ఈ క్రాప్ చేసుకునేందుకు ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని కావునా రైతులు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో, ఉద్యాన సహాయకుడు సీసీఎస్ సురేష్‌బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నీ వ్యక్తిగత తప్పులను కులానికి రుద్దడం మూర్ఖపు ఆలోచన

**నందలూరు, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త :**

"ఓ అంబటి రాంబాబు , నేను లాయర్ను, ఎమ్మెల్యేను, మంత్రిగా పనిచేశాను, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది అని చెప్పుకుంటూ కనీసం ఇంగిత జ్ఞానం లేని వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి పై నీవు మాట్లాడటం దానిని మహిళలు, తెలుగుదేశం కార్యకర్తలు, సభ్య సమాజం నిన్ను చిత్కరించుకోవడం చూసి ఏమి చేయాలో దిక్కు తెలియక, దీనికి ఏమైనా అంటే కులాన్ని ఆసరా చేసుకుని కులం పేరుతో అందరిని రెచ్చగొట్టి, నీ వ్యాఖ్యలు సమర్థించుకునే ప్రయత్నం చేయడం నీ మూర్ఖపు కుతంత్ర ఆలోచనకు ఉదాహరణ" అని సింగిల్ విండో అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రాయల్ మండిపడ్డారు.సోమవారం ఆయన మాట్లాడుతూ "నీ వల్ల కులానికి మంచి పేరు రావడం దేవుడెరుగు, నీ మాటలతో, నీ చేష్టలతో కులానికి కీడు చేస్తూ, నీ తప్పులన్నీ కులానికి అంటగట్టడం తగదు అని హెచ్చరించారు. మీ పార్టీని స్వయంగా మీరే పాతాళానికి తొక్కుకుం టున్నారు. చంద్రబాబు నాయుడును తిట్టినప్పుడు కులం గుర్తుకు రాలేదా? అరెస్టు చేస్తారని భయం వేసినప్పుడు కులం గుర్తుకు వచ్చిందా! జాగ్రత్తగా మసులుకోవడం తెలుసుకోవాలి అని హెచ్చరించారు.లేకుంటే నీవు రాజకీయంగా సమాధి కావడం ఖాయం అని హెచ్చరించారు.

## ఘన నివాళి

**నందలూరు, ఫిబ్రవరి 02 ప్రభాత వార్త :**

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కుమ్మరపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శివప్రసాద్ సోదరి ఇందిరమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి ఇందిరమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, గుండు మల్లికార్జున రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, మధురాజు, గుండు జనార్దన్ రెడ్డి, పాల్గొన్నారు.

## 89 ఏళ్ల వృద్ధ తండ్రిని మోసం చేసిన కుమార్తె

### పిజిఆర్ఎస్ లో ఎస్పీకి విన్నవించుకున్న వృద్ధ దంపతులు

**మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.**

ఇంటి మరమ్మతుల పేరిట తమ వద్ద డాక్యుమెంట్ పేపర్లో సంతకాలు పెట్టించుకున్న కుమార్తె, ఇంట్లో నుంచి తరిమేసింది అంటూ వృద్ధ దంపతులు పి జి ఆర్ ఎస్ లో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వృద్ధ దంపతుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మున్సిపాలిటీ నర్సింగ్ హోమ్ స్ట్రీట్‌లో నివాసముంటున్న షేక్ అబ్దుల్ మజీద్ (89), షానాజ్ బేగం దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రెండవ కుమార్తె అయిన షేక్ రఫియా, తన భర్త షేక్ మొహమ్మద్‌తో కలిసి వృద్ధాప్యంలో తమకు ఇంటి మరమ్మతుల కోసం అయ్యే డబ్బులను లోన్ ఇప్పిస్తామని నమ్మించారు. దీంతో లోన్ పత్రాలపై సంతకాలు చేయాలంటూ మదనపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వారికి తెలియకుండానే ఆస్తిని తన కుమార్తె రఫియా పేరు మీద విక్రయ దస్తావేజులు చేయించుకుందన్నారు. ఇటీవల ఇంటి పన్ను చెల్లించడానికి మున్సిపాలిటీకి వెళ్లడంతో ఆ ఇల్లు తన పేరు మీద లేదని తెలిసిందన్నారు. ఈ విషయమై కూతుర్ని ప్రశ్నించినందుకు, కుమార్తె, ఆమె భర్త కలిసి ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిపోవాలని వేధిస్తూ, నిత్యం దాడులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 89 ఏళ్ల వయస్సులో కట్టుకున్న ఇల్లు పోయి, తలదాచుకోవడానికి నీడ లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తమకు న్యాయం చేయాలంటూ జిల్లా ఎస్పీని కోరారు.

## గ్రామ కమిటీలే పార్టీకి పట్టుకొమ్మలు

**పీలేరు , ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

వైఎస్సార్సీపీకి పూర్వవైభవం తేవడమే లక్ష్యంగా గ్రామీ కమిటీల ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బాలంవారిపల్లి గ్రామ పంచాయతీలో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ రచ్చబండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీల్లో పదవులు పొందిన వారు ఐక్యమత్యంతో మెల గాలన్నారు. గ్రామ కమిటీలకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపా రు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సా ర్సీపీ విధానాలు, కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డామోదర, నాయకులు భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి, బి.డి. మహేశ్వర్ రెడ్డి. సి. యల్లప్ప, వెంకటరమణారెడ్డి, దయ్యాల కృష్ణ, జగన్, పురుషోత్తంరెడ్డి, నరేష్, రామచంద్ర, లోకేష్, రెడ్డెప్ప రెడ్డి, తిమ్మయ్య, యల్లారెడ్డి, బి.డి. రామిరెడ్డి, చక్రధర్, ఆనంద్, ఉదయ్, కాలనీ చిన్న. షాకీర్, పాల్గొన్నారు.

## సజావుగా యూరియా పంపిణీ

**దువ్వూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 10 గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం యూరియా పంపిణీ సజావుగా జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. పది సచివాలయాల పరిధిలో సుమారు 3వేల బస్తాల యూరియాను పంపిణీ చేశామన్నారు. అయితే 10 గ్రామ సచివాలయాల పరిధిలో వచ్చిన యూరియా సరిపోక కొంతమంది రైతులు వెనుతిరిగి పోయారు. రబి సీజన్ లో ఖరీఫ్ సీజన్ మాదిరే పంటల సాగు కావడంతో రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారు. అందులో భాగంగా ఒకే రోజు 3000 బస్తాలు యూరియా పంపిణీ చేసిన రైతుల రద్దీ తగ్గ లేదంటే యూరియా డిమాండ్ మండలంలో కనిపిస్తుంది. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు మరికొన్ని నిల్వలను తెప్పించి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. మండలంలో రబి సీజన్ లో ఎక్కువగా సజా.., మొక్కజొన్న, క్రాసింగ్ జొన్న, మినుము, వేరుశనగ తదితర పంటలను సాగు చేశారు. పంటలన్నిటికీ యూరియా అవసరం ఎంతైనా ఉంది. సోమవారం పంపిణీ చేసిన యూరియా 60 శాతం మంది రైతులకే అందిందని ఇంకా 40 శాతం మంది రైతులకు యూరియా అవసరము ఉంటుందని భావిస్తున్నారు. అందులో భాగంగా యూరియా తెప్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరుతున్నారు. అలాగే మంగళవారం మూడిళ్ల పల్లె, రామ్ సాయి నగర్ రైతులకు దువ్వూరులో యూరియా పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి.

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



వికసితభారత్ గ్యారెంటీ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పునరుద్ధరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతిదీ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డీ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ లు డిమాండ్ చేశారు.సోమవారం పోరుమామిళ్లలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి , అన్వర్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక విప్లవాత్మకమైన, చరిత్రా త్మకమైన పథకమన్నారు. ఈ సమావేశంలో పీరా, సోహెల్, అశోక్ రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,చిన్నకోట నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు సీఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యాలను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరచి,సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమేనని, అలాగని వ్యక్తిగత దూషణలకు వెళ్లడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, నీచ రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎంపీడీవో గారు జర స్పందించండి

**కలసపాడు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

కలసపాడు పట్టణంలో కుక్కలు అధికంగా ఉండడంతో ఈ మధ్యకాలంలోనే కనీసం 50 మందిని కుక్కలు కరిశాయి. కానీ అధికారులు మాత్రం చూస్తూ ఆ ఎంతమంది నీ కరిస్తే ఏముందిలే అనే విధంగా వ్యవహరిస్తున్నారు. మనుషుల ప్రాణాలు పోతే గాని స్పందించరేమో. గడచిన రాత్రి విధి నిర్వహణలో భాగంగా. పోలీస్ కానిస్టేబుల్ బీటు డ్యూటీ నిమిత్తం కలసపాడు కు తన ద్విచక్ర వాహనం పై వస్తుండగా ఆకస్మాత్తుగా కుక్క కరవడం జరిగింది.వెంటనే కలసపాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇంజక్షన్ వేయించడం జరిగింది. ఈ మధ్య కాలంలో చాలా మంది కుక్క కాటుకు గురి కావడం గమనార్హం. స్థానిక పంచాయతీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గతంలో చాలాసార్లు పంచాయతి వారి దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు.

**మార్క్స్‌లిస్టు పోయినది**

దాదినేని వెంకటాద్రి తండ్రి వెంకటరమణ అడ్రస్:గోరాన్ చెరువు, కొత్తపల్లి (విలేజ్ )గాలివీడు (మం) అన్నమయ్య (జిల్లా)ఏపీ., 20-01-2026 మా ఇంటి నుండి గాలివీడు కు వెళ్లి తిరిగి గోరాన్ చెరువు వెళుతుండగా నా పదవ తరగతి మార్క్స్ లిస్టు సర్టిఫికెట్ పోయినది.
హాల్ టికెట్ నెం:(1244649) ఈ సర్టిఫికెట్ ఎవరికైనా దొరికినచో పై అడ్రస్ కు, లేదా ఫోన్ కు 6302153668 తెలియజేయగలరు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు అత్యంత వేగంగా స్పందించాలని, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. సోమవారం మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నకిలీ పత్రాలతో జరుగుతున్న భూ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెక్నాలజీని అడ్డం పెట్టుకుని సామాన్యులను దోచుకునే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. కుటుంబ కలహాలు, అధిక వడ్డీ వేధింపులు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ కొన్ని ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, కేసుల పురోగతిని సమీక్షించారు. పీలేరులో శాంతి భద్రతల పరిరక్షణకు డిఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు సోమవారం ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీలేరు రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి నెల కావస్తున్నా ఇంతవరకు డిఎస్పి కార్యాలయం ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఎస్పీ వెంటనే స్పందించి పీలేరులో శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు, డిఎస్పీని నియమించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో సాధన కమిటీ సభ్యులు శ్రీనివాసులు, ధరణి కుమార్, చంద్రయ్య, శ్రీకాంత్, భాను ప్రకాష్, మల్లికార్జున, తిమ్మయ్య ఉన్నారు.



## రాష్ట్రంలో దుష్ట పరిపాలన

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఈ దుష్ట పాలనపై రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని వైఎస్ఆర్సీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ ఉన్నారు సోమవారం కడపలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్ లు ఏ తప్పు చేయలేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఒకసారి ఇరాక్‌ను పరిపాలించిన సద్దాం హుస్సేన్ చేసిన దుష్ట పరిపాలన వలన అతని రాజకీయ జీవితం చిన్న తీరును.. లిబియా అధ్యక్షుడు గడాఫీ రాజకీయ జీవితం ఎలా ముగిసింది చరిత్ర చదివి తెలుసుకోవాలని హితవు పలికారు. మీరు ఇదే విధంగా అరాచకాలు సృష్టిస్తుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## డ్రోన్ నిఘాతో పేకాట రాయుళ్లును పట్టుకున్న పోలీసులు

తొండూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

స్థానిక తొండూరు మండలంలోని మల్లెల నుండి బూచుపల్లి కు వెళ్లే దారిలో చీనిచెట్ల మధ్యన పేకాట ఆడుతున్న ముగ్గురు ని డ్రోన్ నిఘాతో అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుంచి 3200 నగదును పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తొండూరు మండల ఎస్పై ఘన మద్దిలేటి తెలిపారు. తమకు అందిన సమాచారం ప్రకారం తమ సిబ్బందితో వెళ్లి డ్రోన్ ద్వారా గాలించి సరైన స్థావరాలను గుర్తించి వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలోని ఏ గ్రామాలలో అయినా జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఉపకార వేతనములకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రొద్దుటూరుకు చెందిన కెసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ కేసి పుల్లయ్య జ్ఞాపకార్థం ఈ ఏడాది ఉపకార వేతనముల కొరకు ప్రతిభగల పేద విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేసి పుల్లయ్య ఫౌండేషన్ చైర్మన్ కేపీ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 3వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు ఏసీ పుల్లయ్య ఫౌండేషన్. ఓఆర్జి (kc pullaiah foundation.org) అనే వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నా రు. 9949516637, 08564253866 సంప్రదించాలని కోరారు.

## అసత్య ప్రచారాలుపై కేసులు నమోదు చేయాలి

మైదుకూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:



తిరుపతి లడ్డు ప్రసాదంలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని మాజీ శాసనసభ్యులు మరియు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలతో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలతో మైదుకూరు పట్టణ అర్బన్ సిఐ కె.రమణారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కల్తీ కేసు సుప్రీంకోర్టు సిబిఐ ఎంక్వైరీ వేసిన తర్వాత ల్యాబ్‌కు పంపించిన అన్ని రకాల రిపోర్టులను కోర్టుకు సమర్పించిన తర్వాత కూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్రంలో వైసీపీ ముఖ్య నేతలు మరియు మాజీ మంత్రులు రజిని, జోగి రమేష్, మరియు అంబటి రాంబాబు మీద జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేస్తూ రక్షణ కల్పించాల్సిన రక్షక బటనిలయం దగ్గర్లోనే విధ్వంసాలు జరుగుతున్న అరాచకం చేస్తున్న చర్యలు తీసుకోవడం లేదని పోలీసులుపై ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేశాలింగన్న, మూలె.భరత్ కుమార్ రెడ్డి, కిరణ్మయి, టీ కొత్తపల్లి సర్పంచ్ నాగేంద్ర, రైతు నాయకుడు నాగిరెడ్డి, చాపల షరీఫ్, నియోజకవర్గ అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జగన్ రెడ్డి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మండలంలోని ఎర్రసానిపల్లి వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షుడుగా ముత్రవారిపల్లికు చెందిన జగన్ రెడ్డి అధ్యక్షుడుగా, ఎస్సీ సెల్ మెంబర్గా రమణలను నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు రేపటి చౌడేశ్వర తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల అబ్జర్వర్ ఉమాపతి రెడ్డి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డి, రమణలు మాట్లాడుతూ తమకు ఈ పదవులు దక్కడానికి సహకరించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వారిని అభినందించి వైకాపా అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, ఎంపిటిసి హరిత కరిముల్లా, సర్పంచ్ వీరభద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలటెక్స్ చేస్తోంది

మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, చైర్మెన్‌లు

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



పోలీసులకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలటిక్స్ చేస్తోందని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మనూజారెడ్డి, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహమ్మద్‌లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సోమవారం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సవదర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తిరుమల లడ్డులో ఎలాంటి జంతువుల కొవ్వు కలపలేదని సిబిఐ నిగ్గుతేల్చినా కూటమి ప్రభుత్వ నాయకులు తిరుమల లడ్డుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ కమిటీ డైరెక్టర్ తుర్లు ఆనందయాదవ్, నాగరాజరెడ్డి, మహేష్, వివిఎస్.రెడ్డి, రాజేంద్ర, ఇర్ఫాన్, ఖాజా, శారదారెడ్డి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించడి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :




మాట్లాడుతున్న నాయకులు

మున్సిపల్ కాంట్రాక్టు, దినసరి వేజెస్ కింద పని చేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు చెల్లించాలంటూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మలమూత్రాలు శుభ్రం చేస్తూ పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ జిల్లా యూనియన్ నాయకులు మస్తాన్, దేవా, పట్టణ కార్యదర్శి తిరుమలలు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి వృద్ధులను బయటకు పంపిన ఘటన

రాయచోటి టౌన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పట్టణంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తూ ఇంటి నుంచి బయటకు పంపిన ఘటనపై మీడియా కథనం వెలువడడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి సదరు వృద్ధులు మరియు వారి పిల్లలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, కుటుంబ విలువలు, వృద్ధుల హక్కులు మరియు చట్టపరమైన బాధ్యతలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ అనంతరం, సదరు పిల్లలు తమ తల్లిదండ్రులను ఇంటిలోనే ఉంచుకొని సక్రమంగా చూసుకుంటామని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతగా వ్యవహరిస్తామని సీఐ సమక్షంలో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులపై అన్యాయం జరిగితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కుటుంబ విలువలను కాపాడుకోవాలని సూచించారు. ఈ ఘటన పోలీసుల జోక్యంతో శాంతియుతంగా పరిష్కారమైంది.

## బిజెపి హయాంలో ఉపాధి హామీకి గడ్డుకాలం


బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 02 , ప్రభాతవార్త



మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు నేటితో 20 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పట్టణ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నరసింహ మాట్లాడుతూ బిజెపి హయాంలో ఉపాధి హామీకి గడ్డడికాల ఏర్పడిందన్నారు "వీబీజీ రామ్ జీ వద్దు - ముద్దు" అంటూ ఉపాధి హామీ పథకానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 90 శాతం నిధులు అందించాలని, పని దినాలను 120 రోజులకు పెంచి కూలి రేట్లు పెంచాలని కోరారు. మహాత్మ గాంధీ పేరును పథకానికి కొనసాగించాలని బద్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్యుతరాజు, జిల్లా మహిళా నాయకురాలు సుభానబీ, బద్వేల్ మండల అధ్యక్షుడు అంబవారం సుధాకర్ రెడ్డి, గోపవరం మండల అధ్యక్షుడు సాంబయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి

చిన్నమండెం పిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండలంలోని పడమటికోన గ్రామం వడ్డేపల్లిలో గల శివాలయం వెలసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు సోమవారం వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మంత్రికు గజమాలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పిందే దశలో జాగ్రతలపై అవగాహన

సుండుపల్లె, పీబ్రవరి 02,ప్రభాతవార్త :



సుదుపల్లి సచివాలయం మరియు సొంత మారిపల్లి మరియు తిమ్మసముద్రం గ్రామాల లోమామిడిలో పూత మరియు పిందే దశలో తీసుకోవాల్సిన చర్యలపైన రైతులకు అవగాహన కార్యక్రమం జరపడం జరిగింది. పూత మరియు పిందే సమయంలో ఆశించే తేనెమంచు పురుగు, పక్షికన్నా తెగులు, తామర పురుగులు, మస్సి తెగులు వీటిని ఎలా నివారించుకోవాలి ఇటువంటి మందులు వాడాలి మరియు ఎరువులు ఎలా వేయాలి అనే దాని మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు కడప జిల్లా ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మానస గారు మరియు ఉద్యాన అధికారి వనిత గారు మరియు సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ వినతి పత్రం ఇచ్చిన ఎబివిపి

సుండుపల్లె, పిబ్రవరి 02,ప్రభాతవార్త :



నాలుగు సంవత్సరాలుగా చుండుపల్లె నందు పదవ తరగతి పరీక్షలు నందు మాస్ కాపీయింగ్ ఎక్కువగా జరుగుతుందని, దీని వలన చదువుకున్న వారు మరియు కాపీలు రాసిన వారు ఒకే వరుసలోకి వస్తున్నారని ఎబివిపి సెక్రటరీ జీవన్ తెలియజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దీని వలనపై చదువులు వద్ద, వీరు అందరూ వెనుకబడు తున్నారు. ఈ సారి ఐనా మా చుండుపల్లె మండలం నందు మాస్ కాపీయింగ్ ను అరికట్టవలసినది గా మీ ద్వారా మేము కోరుతున్నాము. అలాగే బస్ షెల్టర్ వద్ద బాత్రుమ్ సౌకర్యం కల్పించాలని అలాగే బస్సులు టైమ్ కు నడిపే విధంగా చూడాలని కోరడం ఐనది. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ యశ్వంత్ అనిల్ పాల్గొన్నారు.

## ప్రజలనుంచి అర్జీలను స్వీకరించిన బిజెపి నాయకులు

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలను నేరుగా ప్రజల నుండి స్వీకరించి వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం కడప కలెక్టరేట్ నందు చేపడుతున్న జనతావారధి కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పరిష్కారం ఆయె విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు చాగలమర్రి ఓబులేసు, ప్రవీణ్ నాయుడు, లక్ష్మణ్ రావు, రామకృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించకపోవడం దారుణం

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :,



కేంద్ర బడ్జెట్లో రాయలసీమ అభివృద్ధి కోసం, కడప ఉక్కు పరిశ్రమకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా కడప జిల్లా ప్రజానీకానీ, రాయలసీమ ప్రజానీకానీ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం తీవ్ర మోసం చేసిందని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు, విభజన చట్టంలో రాయలసీమ కు ప్రత్యేక ప్యాకేజి లక్ష కోట్లు కేటాయించి కరువు, వలసలు నివారించి రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని విభజన చట్టంలో పొందుపరిచారని, విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వమేసెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఆధ్వర్యంలో నిర్మిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా, మరొక్క సారి కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించకుండా ,రాయలసీమ ప్రాంతాన్ని కడప జిల్లా ప్రజలను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా హామీని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కడప ఉక్కు పరిశ్రమను నిర్మించి రాయలసీమ, కడప జిల్లా లోని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్ర బాబు, రాష్ట్ర నాయకులు హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సుబ్బారావుకు చోటు

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పుల్లవుల సుబ్బారావుకు సముచిత స్థానం లభించింది. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజలతో మమేకమై ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన బిసివై పార్టీ అధినేత శ బోడె రామచంద్రయాదవ్, ఆయనను ఈ కీలక కమిటీలో సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నాకు బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాననీ చెప్పారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తూనాని తెలిపారు.

## పోలీసుల సమక్షంలోనే దాడులు దురదృష్టకరం

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాష్ట్రంలో పోలీసుల సాక్షిగా వారి సమక్షంలోని వైసీపీ నేతలపై టిడిపి నాయకులు చేస్తున్న అరాచకమైన దాడులు దురదృష్టకరమని రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మాజీ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి నాయకులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. కుటుంబ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చంద్రబాబు తనయుడు నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని దుయ్యబట్టారు. గత వైసిపి పాలనలో టిడిపి నాయకులు వైసిపి నాయకులపై నాటి ముఖ్యమంత్రి జగన్‌పై వారి కుటుంబ సభ్యులపై సంస్కారహీనంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు. ఇలాంటి పరిపాలనతో రాష్ట్రంలోని యువతకు ఏం సందేశం ఇవ్వదలిచారని ఆయన ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో వైసిపి నాయకుల ఇండ్లపై దాడులు చేస్తూ కుటుంబ సభ్యులను భయభ్రాంతులను గురి చేస్తూ ఇండ్లలో ఉండే సామాన్లను ధ్వంసం చేసి దహనం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. అంబటి రాంబాబు ఇంటిపై 1000 మంది చొరబడి ఇంటిలోని వస్తువులను ధ్వంసం చేస్తూ మహిళలను భయభ్రాంతులకు గురిచేసి ఉంటే పోలీసులు కనీసం లాటిచార్జి గుంపులు చెదరగొట్టే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. గత రెండేళ్ల నుంచి వైసీపీ నాయకులపై అప్లికేషన్ పోలీసులకు అలవాటైపోయింది అన్నారు ప్రస్తుతం రక్తపాతం కూడా మొదలైందని విచారణ వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ చర్యలను గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బీసీ కాలనీలో స్థల వివాదం -స్వల్ప ఉద్రిక్తత

చౌడేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



చౌడేపల్లి పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల బీసీ కాలనీలో సోమవారం స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ స్థలంలో వినాయకుడి విగ్రహం పెట్టామని కాలనీ వాసులు, కాదు అది బాబూ జగజ్జీవన్‌రామ్ కు కేటాయించి స్థలమని ఎమ్మార్పీఎస్, ఎండిపిఎస్ నాయకులు ఇలా పట్టు పట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, గోవిందు, ఎండిపిఎస్ హరినాథ్‌ల ఆధ్వర్యంలో నాయకులందరూ బీసీ కాలనీలోని స్థలంలో వినాయకుడి విగ్రహాన్ని తీయించాలని రెవిన్యూ, పోలీసు కార్యాలయాల ఎదుట నిరసన వ్యక్తం చేసారు. దీంతో తహశీల్దార్ భూపతిపార్వతి, పుంగనూరు రూరల్ సిఐ సాయిప్రసాద్, ఎస్ఐ నాగేశ్వరరావులు కాలనీలోకి ప్రవేశించారు. విగ్రహాన్ని తీయించే ప్రయత్నం చేయడంతో కాలనీ వాసులకు రెవిన్యూ అధికారులకు మద్య ఉద్రిక్తత ఏర్పడింది. తర్వాత పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి సద్దుమణిగించారు. కాగా వివాద స్థలం ప్రభుత్వానిదని అధికారులు గతంలో బోర్డు ఏర్పాటు చేసారు.

## బీసివై సోషియల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గిరిబాబు

చౌడేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

భారత చైతన్య యువజనపార్టీ(బీసీవై) రాష్ట్ర సోషియల్ మీడియా కో-కోఆర్డినేటర్‌గా కుమ్మర గిరిబాబు నియమితులయ్యారు. డిజిటల్ ప్రచారంలో గిరిబాబుకున్న అనుభవం, ముఖ్యంగా పార్టీ ఆశయాలను యువతకు చేరవడంలో ప్రతిభను గుర్తించిన బీసీవై అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అధినేత ఆశయాలను సోషియల్ మీడియా వేదికగా ప్రతి రంగానికి చేరవేస్తాననీ, తద్వారా బీసీవై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గిరిబాబు తెలిపారు.

## 4న రాయచోటిలో మెగా జాబ్‌మేళ

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

రాయచోటి ప్రభుత్వ పాల్‌టెక్నికల్ కళాశాలలో ఈనెల 4న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపి స్టేట్ స్కిల్ డెవలెప్‌మెంటు కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో యాక్సిస్‌బ్యాంక్, ఐసిఐసిఐబ్యాంకు, అశోక్‌లైల్యాండ్, లైఫ్ ఇన్సూరెన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, మూత్తూప్ ఫైనాన్స్, యంగ్ ఇండియా, అపోలా పార్మసి తదితర కంపెనీలు పాల్గొంటాయన్నారు. జిల్లాలో ఆసక్తిగల అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరై ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. వివరాలకు సెల్‌నెంబర్ 9550104260, 9177143181 సంప్రదించాలన్నారు.

## భూకబ్జాలపై చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్‌కు బివైఎస్ వినతి

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రూరల్ మండలం కోళ్ళబైలు గ్రామంలో జరుగుతున్న భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలంటూ బివైఎస్ అధ్యక్షులు పునిత్ కుమార్ సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ కోళ్ళబైలు గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వేనెంబర్ 629/2లో భూకబ్జాకు యత్నం జరుగుతున్నాయన్నారు. గతంలో రద్దైన పట్టాతో అక్రమంగా ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారన్నారు. ఈ భూమిపై కోర్టులో వివాదం జరుగుతున్నా కోర్టు ఆదేశాల సైతం బేఖతరు చేస్తూ పనులు చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతనే భూ కబ్జాలు జరుగుతున్నాయన్నారు. కలెక్టర్ స్పందించి కబ్జాపై విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫిర్యాదు చేశారు.

## వైకాపాకు కార్యకర్తల పాత్రే కీలకం

మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న చైరెపర్సన్

రానున్న రోజుల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కీలకపాత్ర పోషిస్తారని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షమీం అస్లాం, పట్టణ వైకాపా అధ్యక్షులు జింకా చలపతిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డులో వైకాపా పార్టీ అధిష్టాన పిలుపు మేరకు నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ ఆదేశాలతో వార్డు కమిటీల ఎన్నిక జరిగింది. వార్డు కౌన్సిలర్ ఫర్జానా రఫీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. కార్యకర్తల అందరూ ఐక్యంగా ఉండి ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విదానాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్.రెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, గుండ్లూరు రఫి, తాజ్‌బాషా, షాన్‌వాజ్, మహమ్మద్‌నూర్, ఇలియాజ్, రహంతుల్లా, శారదారెడ్డి, వినూతాబాయి, మల్లిక, అభి, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో మినీ స్టేడియం నిర్మాణానికి కృషి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :




జిల్లా అధికారులతో ఎమ్మెల్యే

మదనపల్లెలో మినీ స్టేడియం నిర్మాణానికి కసరత్తు చేస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించినట్లు ఆయన తెలిపారు. సోమవారం దీనిపై స్పందించిన జిల్లా స్పోర్ట్స్ డెవలెప్‌మెంటు అధికారి చంద్రశేఖర్ మినీ స్టేడియం నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్దం చేసే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషాను అయన మర్యాదపూర్వకంగా కలసి స్టేడియం నిర్మాణంపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లెలో కలెక్టర్ మినీ స్టేడియం నిర్మాణ పనులకు సముఖుత వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దీనిపై ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు, రెవెన్యూ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.

## మంత్రి సమక్షంలో టిడిపిలోకి చేరిక

చిన్నమండెం పిబ్రవరి 2 ప్రభాతవార్త:



సోమవారం మండలంలోని బొరెడ్డిగారిపల్లిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి ప్రజల పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమ ఆదరణ తెలుగుదేశం ప్రభుత్వం వల్లే ప్రజలకు మేలు జరుగుతుందని నమ్మి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి అజ్మత్ మరియు జిల్లా వైసీపీ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి ఫెరోస్ మరియు రాయచోటి మహిళా వైఎస్ఆర్సిపి కార్యదర్శి కదిరున్నిసా అందరూ రాంప్రసాద్‌రెడ్డిపైన ఉన్న నమ్మకంతో తెలుగుదేశంపార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా పాల్గొన్నారు.

## మామిడి సస్యరక్షణ పై శిక్షణ

చిన్నమండెం పిబ్రవరి 2 ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి, మల్లూరు రైతు సేవ కేంద్రాలలో సోమవారం మామిడిలో పూత దశ నుండి కాయ దశ వరకు ఆశించే పురుగులు తెగుళ్ల సస్యరక్షణ పై మరియు ఎరువుల యాజమాన్యం పై రైతులకు శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి శాస్త్రవేత్త డాక్టర్ పీరుసాహెబ్ సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. పీరుసాహెబ్ గారు మాట్లాడుతూ, పూమొగ్గ దశలో తేనెమంచు పురుగు నివారణకు జీవ శిలీంధ్రనాశిని బవేరియా బాసియానా 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ఉద్యాన అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ఫ్రూట్ కవర్స్ 50!! రాయితీ తో ఇవ్వడం జరుగుతుంది. మామిడికాయలు కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్స్ వాడడం ద్వారా తెగుళ్ళు, పురుగులు ఆశించకుండా రైతులు దిగుబడి పెంచుకోవడంతో పాటు నాణ్యత గల ఫలాలను పొందవచ్చని వాటిని ఎగుమతి చేస్తే, అధిక ధరలు పొందచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రసన్న, శిరీష పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు ధరఖాస్తులకు ఆహ్వానం.

ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన మరియు SEEDAP సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా "సోలార్ పీవీ ఇన్స్టాలర్ మరియు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్" వృత్తి విద్యా కోర్సుల నందు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. 10th/ఇంటర్మీడియట్/ITI/డిప్లొమా/B.Tech చదివిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ నందు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది కావున ఆసక్తి కల అభ్యర్థులు ఫిబ్రవరి 07 వ తేదీ లోపు హాజరు కాగలరు. వివరాలకు 9985142155, 9010016887, 9989140993 నంబర్ల పై సంప్రదించండి.

